340)ముఖారి

ప॥ ఇంతిజవ్వనవనాన నిన్నియు నెలకొనెను । వంతులవాసులతోడ వలరాచపౌజులు ॥

చ॥ కుతిలాలు మాని సరి గూచున్నవి చూడవే । సతియురముమీదట చక్రవాకాలు ।
గతిగూడ గుంపుగట్టి కాపురముసేసీ నవే । మితిమీరి శిరసుపై మేటితుమ్మెదలు ॥

చ॥ కలికినాలతోడ గడుమించీగదవే । జలజాక్షి మోముననే చకోరములు ।
పలుక్లలోపనే పాడుకొనె నిపు డిట్టె । చెలరేగి మోవిమీద చిలుక మొత్తములు ॥

చ॥ తగుశ్రీవేంకటేశ్వరుండ నిల్చి జూడవే । మగువనడపులనేమంచిహంసలు ।
మిగుల రతివేళను మెరసీ దా మిన్నిటాను । పగటుగుత్తికలోన పావురములు ॥